रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. १ | नई दिल्ली | सोमवार | ६ मार्च, १९९५ / १५ फालगुन, १९१६ शक | खंड १० |
| No. 1 | New Delhi | Monday | 6th March, 1995 / 15th Phalgun, 1916 Saka | Vol. 10 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 6 మార్చి, 1995 / 15 ఫాల్గుణ, 1916 శక | సంపుటము. 10 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 21st February, 1995 / 2nd Phalgun, 1916 Saka*

The Translations in Telugu of the following, namely :–

(1) The Trade Union Act, 1926 (Act 16 of 1926); (2) The workmen's compensation Act, 1923 (Act 8 of 1923); (3) The weekly Holidays Act, 1942 (Act 18 of 1942); (4) The Indecent Representation of women (Prohibition) Act, 1986 (Act 60 of 1986); (5) The Medical Termination of Pregnency Act, 1971 (Act 34 of 1971); (6) The Dowry Prohibition Act, 1961 (Act 28 of 1961) and (7) The Muslim Women (Protection of Rights on Divorce) Act, 1986 (Act 25 of 1986) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 21 ఫిబ్రవరి, 1995 / 2 ఫాల్గుణ, 1916 శక*

ఈ క్రింది చట్టములు: అనగా:--

(1) ది ట్రేడ్ యూనియన్ యాక్టు, 1926 (1926లోని 16వ చట్టము); (2) ది వర్క్‌మెన్ కాంపెన్సేషన్ యాక్టు, 1923 (1923లోని 8వ చట్టము); (3) ది వీక్లీ హాలిడేస్ యాక్టు, 1942 (1942లోని 18వ చట్టము); (4) ది ఇండీసెంట్ రిప్రెజెంటేషన్ ఆఫ్ ఉమెన్ (ప్రొహిబిషన్) యాక్టు, 1986 (1986లోని 60వ చట్టము); (5) ది మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు, 1971 (1971లోని 34వ చట్టము); (6) ది డౌరీ ప్రొహిబిషన్ యాక్టు, 1961 (1961లోని 28వ చట్టము) మరియు (7) ది ముస్లిం ఉమెన్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ ఆన్ డైవర్స్) యాక్టు, 1986 (1986లోని 25వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# కట్న నిషేధ చట్టము, 1961

(1961 లోని 28వ చట్టము)

(20 మే, 1961)

కట్నము ఇచ్చుటను లేక తీసికొనుటను నిషేధించుటకైన చట్టము

భారత గణరాజ్యము యొక్క పండ్రెండవ సంవత్సరంలో, పార్లమెంటు ఈ క్రింది విధంగా శాసనం చేసింది:-

1· (1) ఈ చట్టమును, కట్న నిషేధ చట్టము, 1961 అని పేర్కొన వచ్చును· సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము·

(2) ఇది, జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావత్ భారతదేశమునకు విస్తరించును·

(3) ఇది, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికివచ్చును·

2· ఈ చట్టములో "కట్నము" అనగా, వివాహ సమయమున, తత్పూర్వము లేక తదనంతరము ఎప్పుడైనను, వివాహ సందర్భమున ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని, కట్నము యొక్క నిర్వచనము·

(ఎ) వివాహ పక్షకారు లిరువురిలో ఒకరు మరొకరికి; లేక

(బి) వివాహ పక్షకారు లిరువురిలో ఒకరి తల్లిదండ్రులు లేక ఎవరేని ఇతర వ్యక్తి, వివాహ పక్షకారు లిరువురిలో ఏ ఒకరికైనను, లేక ఇతర వ్యక్తి కెవరికైనను;

ఇచ్చిన లేక ఇచ్చుటకు కరారు చేసికొనిన ఏదేని ఆస్తి లేక విలువగల ప్రతిభూతి అని అర్థము కాని ఈ పదపరిధిలో ముస్లిం వ్యైయక్తిక శాసనము (షరియత్) వర్తించు వ్యక్తులకు సంబంధించిన 'డవర్' లేక మహర్ చేరదు·

<u>విశదీకరణ 1</u>:- x x x x x x

<u>విశదీకరణ 2</u>:- "విలువగల ప్రతిభూతి" అను పదమునకు భారత శిక్షా స్మృతి లోని 30వ పరిచ్ఛేదంలో దానికి గల అర్థమే ఉండును· 1860లో 45·

3· (1) ఏ వ్యక్తి అయినను, ఈ చట్టము ప్రారంభమైన, తరువాత కట్నము ఇచ్చినచో లేక తీసికొన్నచో లేక ఇచ్చుటకుగాని, తీసికొనుటకు గాని దుష్ప్రేరణ చేసినచో, ఆ వ్యక్తి అయిదు సంవత్సరములకు తక్కువ కాని కాలావధికి కారావాసంతోను, పదిహేనువేల రూపాయలకు తక్కువ కాని, లేదా అట్టి మొత్తం కట్న విలువకు వీటిలో ఏది ఎక్కువో ఆ జుర్మానాతోను శిక్షింపదగియుండును: కట్నము ఇచ్చి నందుకు, లేక తీసుకొనినందు లకు శాస్తి·

అయితే, న్యాయస్థానము, తీర్పులో పేర్కొనవలసిన చాలినన్ని మరియు ప్రత్యేకమైన కారణములనుబట్టి అయిదు సంవత్సరముల కంటె తక్కువ కాలావధికి కారావాస దండన విధించవచ్చును·

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఉన్నదేదియు ఈ క్రింది వాటికి లేదా వాటికి సంబంధించిన విషయములకు వర్తించదు:-

(ఎ) వివాహ సమయమున వధువుకు (ఈ విషయమున ఏమియు అడుగకుండ) ఇచ్చిన కానుకలు;

అయితే, అట్టి కానుకలను ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ననుసరించి, నిర్వహింపబడు జాబితాలో నమోదు చేయవలెను;

(బి) వివాహ సమయమున వరునకు (ఈ విషయమున ఏమియు అడుగకుండనే) ఇచ్చిన కానుకలు;

అయితే, అట్టి కానుకలను ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ననుసరించి నిర్వహింపబడు జాబితాలో నమోదు చేయవలెను:

అంతేకాక, అట్టి కానుకలు వధువు లేక వధువు తరఫునగాని బంధువులలో ఎవరైనను గాని ఇచ్చియుండి, అట్లు ఇచ్చిన కానుకలు లాంఛనప్రాయమైనవై, వాటి విలువ, అవి ఎవరిచే లేక ఎవరి తరఫున ఈయబడినవో ఆ వ్యక్తి ఆర్థిక స్థోమతకు మించకుండ ఉండవలెను.

కట్నమడిగి నందులకు శాస్తి.

4. ఏ వ్యక్తి అయినను సందర్భానుసారముగ వధువు లేదా వరుని తల్లిదండ్రులనైనను లేక ఇతర బంధువులనైనను, లేక సంరక్షకునైనను, ప్రత్యక్షముగా గాని పరోక్షముగా గాని ఏదేని కట్నమడిగినచో, అట్టి వ్యక్తి, ఆరు మాసములకు తక్కువ కాని, రెండు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతోను, పదివేల రూపాయలదాక ఉండగల జుర్మానాతోను శిక్షింపదగియుండును.

అయితే, న్యాయస్థానము తీర్పులో పేర్కొనవలసిన చాలినన్ని మరియు ప్రత్యేకమైన కారణములనుబట్టి ఆరు మాసముల కంటే తక్కువ కాలావధికి కారావాస దండన విధించవచ్చును.

ప్రకటనపై నిషేధము.

4ఎ. ఎవరేని వ్యక్తి—

(ఎ) తన కుమారుని లేదా కుమార్తె లేదా ఎవరేని ఇతర బంధువు వివాహమునకు ప్రతిఫలముగా, తన ఆస్తిని లేదా ఏదేని డబ్బును లేదా రెంటిని, ఏదేని వ్యాపారములోని లేదా ఇతర హితములో వాటాను, ఏదేని వార్తాపత్రికలో నియతకాలిక పత్రికలో, జర్నలులో ప్రకటన ద్వారా, ఏదేని ఇతర ప్రచార మాధ్యమము ద్వారా, ఈయజూపినచో,

(బి) ఖండము (ఎ)లో పేర్కొనిన ప్రకటనను ముద్రించినచో లేదా ప్రచురించినచో లేదా ప్రచారములో పెట్టినచో,

అతడు, ఆరు మాసములకు తక్కువ కాని, అయిదు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో గాని పదిహేనువేల రూపాయల దాక ఉండగల జుర్మానాతోగాని శిక్షింపదగియుండును:

అయితే, న్యాయస్థానము తీర్పులో పేర్కొనవలసిన చాలినన్ని మరియు ప్రత్యేకమైన కారణములనుబట్టి ఆరు మాసముల కంటే తక్కువ కాలావధికి కారావాస దండన విధించవచ్చును.

5. కట్నమును ఇచ్చుటకైనను లేక తీసుకొనుటకైనను చేసికొనిన కరారు ఏదియు చెల్లదు. కట్నము ఇచ్చు లేక తీసుకొను కరారు చెల్ల కుండుట.

6. (1) ఒక స్త్రీ యొక్క వివాహ సందర్భమున, ఆమె కాక ఏవరేని ఇతర వ్యక్తి ఏదేని కట్నము తీసికొనినయెడల, అట్టి వ్యక్తి--- భార్య లేక ఆమె వారసుల మేలు కొరకు కట్నము.

(ఎ) కట్నము వివాహమునకు పూర్వము తీసికొనినచో వివాహము జరిగిన తేదీ తరువాత (మూడు మాసముల) లోపల, లేక

(బి) ఆ కట్నము వివాహ సమయమున గాని వివాహానంతరము గాని తీసికొనినచో, అట్లు తీసికొనిన తేదీ నుండి మూడు మాసముల లోపల; లేక

(సి) కట్నము ఆ స్త్రీ మైనరుగా ఉన్నప్పుడు తీసికొనినచో, ఆమెకు పదునెనిమిది సంవత్సరముల వయస్సు నిండిన తరువాత మూడు మాసముల లోపల ఆ కట్నమును ఆ స్త్రీకి అంతరణ చేయవలెను మరియు అట్టి అంతరణ జరుగువరకు ఆ కట్నమును, ఆ స్త్రీ మేలు కొరకు ట్రస్టుగా కలిగియుండవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) ద్వారా కోరబడినట్లుగా అందుకు నిర్దిష్ట పరచబడిన కాలపరిమితిలో, లేదా ఉపపరిచ్ఛేదము (3) ద్వారా కోరబడినట్లుగా, ఏ వ్యక్తి అయినను, ఏదేని ఆస్తిని అంతరణ చేయకపోయినచో, ఆ వ్యక్తి ఆరు మాసములకు తక్కువ కాని, అయితే రెండు సంవత్సరముల దాకా ఉండగల కాలావధికి కారావాసముతోగాని అయిదువేల రూపాయలకు తక్కువ కాని, అయితే పదివేల రూపాయల దాకా ఉండగల జుర్మానాతోగాని లేదా ఈ రెండింటితోగాని శిక్షింప దగియుండును.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏదేని ఆస్తికి హక్కు కలిగియున్న స్త్రీ, ఆ ఆస్తిని తీసికొనుటకు పూర్వమే మరణించినయెడల, ఆ స్త్రీ యొక్క వారసులు, దానిని తత్సమయమున కలిగియున్న వ్యక్తి నుండి క్లెయిము చేయుటకు హక్కు కలిగియుందురు:

అయితే, అట్టి స్త్రీ, తన వివాహము జరిగినప్పటి నుండి ఏడు సంవత్స రముల లోపల, సహజ కారణముల వలన కాకుండ ఇతర విధముగా మరణించిన యెడల, అట్టి ఆస్తిని:—

(ఎ) ఆమెకు బిడ్డలు లేనిచో, ఆమె తల్లిదండ్రులకు లేదా,

(బి) ఆమెకు బిడ్డలు ఉన్నచో, ఆమె బిడ్డలకు అంతరణ చేయవలెను. అట్టి అంతరణ జరుగువరకు ఆ ఆస్తిని, అట్టి బిడ్డల కొరకు ట్రస్టుగా కలిగి యుండవలెను.

(3-ఎ) ఉపపరిచ్ఛేదము (1) ద్వారా లేక ఉపపరిచ్ఛేదము (3) ద్వారా కోరబడినట్లుగా ఏదేని ఆస్తిని అంతరణ చేయలేక పోయినందులకు గాను ఉప పరిచ్ఛేదము (2) క్రింద ఒక వ్యక్తి దోషస్థాపితుడైనయెడల, ఈ ఉపపరిచ్ఛేదము క్రింద తన దోషస్థాపన జరుగు లోపల, అట్టి ఆస్తికి హక్కు కలిగియున్న స్త్రీకి గాని, సందర్భానుసారముగ ఆమె వారసులకు, తల్లిదండ్రులకు లేదా బిడ్డలకుగాని

అంతరణ చేయకుండినచో, న్యాయస్థానము, ఆ ఉపపరిచ్ఛేదము క్రింద శిక్ష విధించుటతోపాటు వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, ఉత్తరువులో నిర్దిష్ట పరచినట్టి కాలావధి లోపల, సదరు ఆస్తిని అట్టి స్త్రీకిగాని, సందర్భానుసారముగ ఆమె వారసులకు గాని, అంతరణ చేయవలసిందిగా అట్టి వ్యక్తిని ఆదేశించవలెను. అట్లు నిర్దిష్టపరచిన కాలావధి లోపల అట్టి వ్యక్తి ఆదేశాలను పాటించనిచో, ఆ ఆస్తి విలువకు సమానమైన మొత్తమును అట్టి న్యాయస్థానముచే విధింపబడిన జుర్మానా అయియుండిన ఎట్లో అట్లే అతని నుండి వసూలుచేసి, ఆ స్త్రీకి గాని, లేక సందర్భానుసారముగ ఆమె వారసులకుగాని తల్లిదండ్రులకుగాని, పిల్లలకుగాని చెల్లించవలెను.

(4) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, 3వ లేక 4వ పరిచ్ఛేదములలోని నిబంధనలకు, భంగము కలిగించదు.

అపరాధముల సంజ్ఞానము. 1974 లోని 2.

7. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి యున్నప్పటికిని,——

(ఎ) మహానగర మేజిస్ట్రేటు లేక మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానము కంటె క్రింది న్యాయస్థానమేదియు ఈ చట్టము క్రింద ఏ అపరాధమునైనను విచారణ చేయరాదు;

(బి) ఏ న్యాయస్థానము గాని ఈ చట్టము క్రింది అపరాధమును,-

(i) (దానిని గూర్చి) తాను ఎరిగియున్న దానిని బట్టి లేదా అట్టి అపరాధము ఏర్పడుటకుగల సంగతుల యొక్క పోలీసు రిపోర్టుపై తప్ప లేక

(ii) అపరాధము వలన వ్యథితుడైన వ్యక్తిగాని, అట్టి వ్యక్తి యొక్క తల్లిదండ్రులు గాని ఇతర బంధువు గాని గుర్తింపు పొందిన ఏదేని సంక్షేమ సంస్థ లేదా వ్యవస్థగాని చేసిన ఫిర్యాదుపై తప్ప

సంజ్ఞానము చేయరాదు.

(సి) మహానగర మేజిస్ట్రేటుగాని, మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు గాని ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమునకు దోషస్థాపితుడైన వ్యక్తికి, ఈ చట్టము ద్వారా ప్రాధికృతమైన ఏ దండనోత్తరువునైనను ఇచ్చుట శాసనసమ్మతమై యుండును.

విశదీకరణ:- ఈ ఉపపరిచ్ఛేద ప్రయోజనముల కొరకు "గుర్తింపు పొందిన సంక్షేమ సంస్థ లేదా వ్యవస్థ" అనగా ఈ విషయమున కేంద్ర ప్రభుత్వముగాని, రాజ్యప్రభుత్వము గాని గుర్తించిన సాంఘిక సంక్షేమ సంస్థ లేదా వ్యవస్థ అని అర్థము.

1974 లోని 2. (2) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 లోని 36వ అధ్యాయములో ఉన్నదేదియూ, ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధమునకు వర్తించదు.

(3) తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనములో ఏమి యున్నప్పటికినీ, అపరాధము వలన వ్యథితుడైన వ్యక్తి చేసిన కథనము మూలముగా అట్టి వ్యక్తి ఈ చట్టము క్రింది అభియోగమునకు పాత్రుడు కారాదు.

8. (1) ఈ చట్టము క్రింది అపరాధములు, అవి సంజ్ఞేయ అపరాధములై యుండిన ఎట్లో అట్లు, — *అపరాధములు, కొన్ని ప్రయోజనముల కొరకు సంజ్ఞేయములై యుండి జామీను యోగ్యము మరియు రాజీకి యోగ్యముకానివై ఉండుట.*

(ఎ) అట్టి అపరాధముల దర్యాప్తు కొరకు; మరియు

(బి) (i) ఈ స్మృతిలోని 42వ పరిచ్ఛేదములో పేర్కొనిన విషయములు; మరియు

(ii) వారెంటు లేకుండ గాని మేజిస్ట్రేటు ఉత్తరువు లేకుండగాని ఒక వ్యక్తిని అరెస్టుచేయుట

కానట్టి విషయముల కొరకు

క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 వర్తించును. — *1974 లోని 2.*

(2) ఈ చట్టము క్రింది ప్రతియొక అపరాధము, జామీను యోగ్యము మరియు రాజీ యోగ్యములు కానిదై యుండును.

8-ఎ. ఏ వ్యక్తి అయినను 3వ పరిచ్ఛేదము క్రింద ఏదేని కట్నము తీసుకొనినందులకు లేదా తీసికొనుటకై దుష్ప్రేరణ చేసినందులకు లేదా, 4వ పరిచ్ఛేదము క్రింద కట్నము అడిగినందులకుగాను అభియోగమునకు గురియైనయెడల, ఆ పరిచ్ఛేదముల క్రింద తాను అపరాధము చేయలేదని రుజువుపరచుకొను భారము, అతనిపై ఉండును. — *కొన్ని కేసులలో రుజువుపరచు భారము.*

8-బి. (1) రాజ్యప్రభుత్వము, ఈ చట్టము క్రింద తాను సబబని తలచునంతమంది కట్న నిషేధ అధికారులను నియమించి, వారు, ఏ ప్రాంతములకు సంబంధించి తమ అధికారితను మరియు అధికారములను వినియోగించవలెనో నిర్దిష్టపరచవచ్చును. — *కట్న నిషేధ అధికారి.*

(2) ప్రతియొక కట్న నిషేధ అధికారి, ఈ క్రింద తెలిపిన అధికారములను వినియోగించవలెను మరియు కృత్యములను నిర్వర్తించవలెను, అనేవనగా:-

(ఎ) ఈ చట్టపు నిబంధనలను పాటించునట్లు చూచుట;

(బి) సాధ్యమైనంతవరకు, కట్నము తీసుకొనుటను, తీసుకొనుటకై దుష్ప్రేరణ చేయుటను, అడుగుటను నిరోధించుట;

(సి) ఈ చట్టము క్రింద అపరాధములు చేయుచున్న వ్యక్తులను అభియోగమునకు గురిచేయుటకు అవసరమైనట్టి సాక్ష్యమును సేకరించుట, మరియు

(డి) రాజ్య ప్రభుత్వము కేటాయించునట్టి లేదా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా నిర్దిష్టపరచినట్టి అదనపు కృత్యములను నిర్వర్తించుట.

(3) రాజ్యప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, అందు నిర్దిష్టపరచినట్టి పోలీసు అధికారి, అధికారములను కట్న నిషేధ అధికారికి

ఒసగవచ్చును. ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా నిర్దిష్టపరచి నట్టి పరిమితులకు, షరతులకు లోబడి అతడు అట్టి అధికారములను వినియోగించ వలెను.

(4) రాజ్యప్రభుత్వము ఈ చట్టము క్రింద కట్న నిషేధ అధికారులు తమ కృత్యములను మరింత సమర్థవంతంగా నిర్వర్తించుట కొరకై వారికి సలహాలిచ్చి తోడ్పడుటకై ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఆ కట్న నిషేధ అధికారితను వినియోగించుచున్న ప్రాంతము నుండి అయిదుగురికి మించకుండ సాంఘిక సంక్షేమ కార్యకర్తలతో కూడిన (వీరిలో కనీసం ఇద్దరు స్త్రీలైయుండవలెను) ఒక సలహా మండలిని నియమించవచ్చును.

నియమములు చేయుటకై అధికారము.

9. (1) కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో, అధిసూచన ద్వారా, ఈ చట్ట ప్రయోజనములను నెరవేర్చుటకై నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు పైన తెల్పిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండ, అట్టి నియమములలో,——

(ఎ) 3వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (2)లో పేర్కొనిన ఏదేని కానుకల జాబితాను, ఏ ప్రరూపములో, ఏ రీతిలో, ఏ వ్యక్తులు నిర్వహించవలెనో మరియు దానికి సంబంధించిన అన్ని ఇతర విషయములను గురించియు;

(బి) ఈ చట్ట వ్యవహారణకు సంబంధించి, చక్కటి సమన్వయ విధానమును మరియు దాని అమలును గురించియు నిబంధనలు చేయవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి నియమమును, అది చేయబడిన పిమ్మట వీలైనంత శీఘ్రముగా పార్లమెంటు అధివేశనములోనున్నప్పుడు మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినములు, ఒకే అధివేశనములోగాని రెండు లేక అంతకు ఎక్కువ వెనువెంటనే వచ్చు అధివేశనములలోగాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పబడిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమము చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటుపిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారముగా ప్రభావరహితమైయుండును; అయినప్పటికినీ, ఆ నియమమునందలి ఏదేని అట్టి మార్పుగాని, ఆ నియమపు రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

నియమములు చేయుటకు రాజ్య ప్రభుత్వాధికారము.

10. (1) రాజ్య ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్ట ప్రయోజనములను నెరవేర్చుటకై నిబంధనలు చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు, పైన తెల్పిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండ, అట్టి నియమములు ఈ క్రింది విషయములన్నింటి కొరకు గాని వాటిలో కొన్నింటి కొరకుగాని నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 8-బి పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (2) క్రింద కట్న నిషేధ అధికారులు నిర్వర్తించవలసిన అదనపు కృత్యములు;

(బి) 8-బి పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (3) క్రింద కట్న నిషేధ అధికారి తన కృత్యములను ఏ పరిమితులకు మరియు షరతులకు లోబడి వినియోగించవలెనో ఆ పరిమితులు మరియు షరతులు.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద రాజ్య ప్రభుత్వము చేయు ప్రతి నియమము, అది చేయబడిన పిమ్మట వీలైనంత శీఘ్రముగా రాజ్య శాసనమండలి సమక్షమున ఉంచబడవలెను.